W W W.EPAPER.MAHADAILY.COM
# మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
28-9-2025





## అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు

నేలకొండపల్లి, సెప్టెంబర్ 27 మహా: మండలంలోని వివిధ గ్రామాలలో బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం పైనంపల్లి లో స్ఫూర్తి యూత్ 15 వ వార్షికోత్సవ పూర్తిచేసుకుని, స్ఫూర్తి ఆధ్వర్యంలో సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఆటా, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, రామయ్య, వంశి, సుమంత్, పవన్, వీరబాబు, హనీఫ్, ఫయాజ్, షేక్ సమీర్, సల్మాన్, రాఖీ, వెంకటమ్మ, జానకి, నాగమ్మ, సుకన్య, వైష్ణవి తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## వర్షాలతో అప్రమత్తం

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో సూచించారు. వర్షాల వలన జిల్లాలోని నదులు వాగులు వంకలు చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళు లర్పించారు. మణుగూరు మండలం శ్రీశ్రీ నగర్‌లో బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన అనంతరం విగ్రహ ప్రాంగణంలో మొక్కలు నాటారు.



# ఖమ్మం ఎస్టీ భద్రాద్రి జనరల్

ఖమ్మం, మహా

- జడ్పీ ఛైర్మన్ రిజర్వేషన్లు ఖరారు
- సీటుపై హేమాహేమీల చూపు
- ఖమ్మం రేసులో విజయాబాయి
- భద్రాద్రిపై హేమాహేమీల కన్ను

జడ్పీఛైర్మన్ల రిజర్వేషన్లు ఖరారుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ జారీచేసింది. ఖమ్మం జడ్పీఛైర్మన్ పదవి ఎస్టీకి రిజర్వు కాగా, భద్రాద్రి కొత్తగూడెం జడ్పీఛైర్మన్ పదవి జనరల్ కు రిజర్వ్ అయింది. ఇవే రిజర్వేషన్లు కొనసాగితే.. వీటిపై ఆశలు పెట్టుకున్న నేతల ఎదురుచూపులు ఫలించినట్లే. ఖమ్మం జడ్పీఛైర్మన్ పదవికి విజయాబాయి పేరు వినబడుతుండగా, భద్రాద్రి సీటుపై అనేకమంది జనరల్ నేతలు కన్నేశారు. పినపాక, భద్రాచలం, ఇల్లందు, అశ్వారావుపేట నియోజకవర్గాలకు చెందిన నేతలు దశాబ్దాలుగా గిరిజన నేతల గెలుపుకోసం పనిచేస్తుండగా, ఇపుడు అందివచ్చిన అవకాశంపై అందరినేతల కన్ను ఉంది. తుళ్ళూరి బ్రహ్మయ్య, కంచర్ల చంద్రశేఖర్, రాంప్రసాద్ ఇలా పలుమార్లు చర్చలో ఉన్నాయి. హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఎన్నికలపై ఉత్కంఠ నెలకొన్నా, రిజర్వేషన్ల తో అనేకమంది నేతల జాతకాలు తారుమారయ్యాయి.




## రిజర్వేషన్లు ఖరారు..!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంస్థల ఎన్నికల పోరుకు రంగం సిద్ధమైంది ఎట్టకేలకు అధికారులు జిల్లాలోని స్థానిక సంస్థల పోటీకి స్థానాలను వెల్లడించారు. జిల్లాలోని ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలను ఖరారు చేస్తూ వాటికి గల రిజర్వేషన్లను వెల్లడించారు.



## వానల జోరు..జనం బేజారు!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల జనజీవనం అస్తవ్యస్తంగా తయారైంది. శనివారం తెల్లవారుజామున కూడా జోరు వానతో పట్టణంలోని అక్కడక్కడ చెట్లు విరిగిపడి రోడ్లపైకి వరద నీరు వచ్చి చేరింది.

# మణుగూరులో ఆర్టీసీ ప్రత్యేక లక్కీడ్రా



**మణుగూరు, మహా:** దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ప్రయాణికుల కోసం ప్రత్యేక లక్కీ డ్రా పథకాన్ని ప్రవేశపెట్టింది. సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 6 వరకు మణుగూరు డిపో పరిధిలో నడిచే డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి, ఏసీ రాజధాని బస్సుల్లో ప్రయాణించే వారికి మొత్తం 50 వేల రూపాయల విలువైన బహుమతులు లక్కీ డ్రా ద్వారా అందించనున్నారు. లక్కీ డ్రాకు సంబంధించిన వివరాలను మణుగూరు డిపో మేనేజర్ కె శ్యాంసుందర్ శనివారం వెల్లడించారు. మొదటి బహుమతిగా 25 వేల రూపాయలు, రెండో బహుమతిగా 15 వేల రూపాయలు, మూడో బహుమతిగా 10 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు చేయవలసిందల్లా తమ టికెట్ వెనుక భాగంలో పేరు, ఫోన్ నెంబరు రాసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్స్‌లో వేసి పాల్గొనడం మాత్రమే. తరువాత డ్రా తీసి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం, సుఖమయం అని పేర్కొన్న డీఎం శ్యాంసుందర్, ఈ దసరా పండుగ సందర్భంగా మణుగూరు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గ్రూప్ వన్‌లో సత్తా చాటిన నిఖిల



**బోనకల్ మహా:** మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామ వాసి భాగం నిఖిల గ్రూప్ వన్‌లో సత్తా చాటి జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ ) పోస్ట్ సాధించింది. మొదటి మొదటి నుండి చదువుల్లో రారాణి గానే నిలిచింది. పదవ తరగతి వరకు డీఏవి పబ్లిక్ స్కూల్లో చదివి, విజయవాడ (గొల్లపూడి) నారాయణ జూనియర్ కాలేజీలో 98% మార్కులతో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసింది. నారాయణ ఐఏఎస్ అకాడమీలో 90% మార్కులతో కాలేజ్ టాపర్ గా డిగ్రీ పట్టా అందుకుంది. దూరవిద్య ద్వారా ఎంఏ సోషియాలజీ పూర్తి చేసిన నిఖిల యుజిసి నెట్ రాసి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ సాధించారు. తాజాగా వెలువడిన గ్రూప్ వన్ ఫలితాలలో స్టేట్ 92వ ర్యాంకు సాధించి డీపీఓ పోస్ట్ సాధించారు. ఆమె విజయం పట్ల గోవిందాపురం ఏ గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు, భాగం పాపారావు భాగం నిఖిల డిపిఓ పోస్ట్ సాధించటం గోవిందాపురం ఏ గ్రామానికి గర్వకారణం అని అన్నారు. గ్రామస్తులు, మండల అధికారులు అభినందనలు తెలిపారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండండి



**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపాడు మండలం సారపాక కోయగూడెం గత వారం నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో బూర్గంపాడు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బూర్గంపాడు మండలం బిజెపి నాయకులు కోడె బోయిన రవి పటేల్ వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఇంటి పరిసరాలలో వర్షపు నీరు నిలువ లేకుండా చూసుకోవాలని మురికి నీళ్లు వలన దోమలు ఈగలు ఉండే ప్రమాదం ఉంది వాటి వలన డెంగ్యూ మలేరియా జరం అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది వర్షంలో తడవకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఏదైనా అనారోగ్యం లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని సూచించారు బూర్గంపాడు మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పట్ల వెంటనే అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ దోమల నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని వీధుల పేరకపోయినా చెత్తను తొలగించాలి వెంటనే బేకింగ్ పౌడర్ దోమల పిచికారి చేయాలని అధికారులు కోరిన రవి పటేల్



మద్రాస్ తండా కొండగల బోడు గ్రామాల మధ్య రాకపోకల అంతరాయం

# వర్షాలతో అప్రమత్తం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో సూచించారు. వర్షాల వలన జిల్లాలోని నదులు వాగులు వంకలు చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాలి నడకన వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. నదులు వాగులు వంకల వద్దకు జాలర్లు ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని తెలిపారు. సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయాలలో బయటకు రాకుండా ఉండడానికి ప్రయత్నించవలసిందిగా సూచించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు చెరువులు వాగులు నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. జిల్లా పోలీస్ శాఖ తరపున 24 గంటలు అందుబాటులో డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# మహా అన్నదాన కార్యక్రమం

**అశ్వాపురం.మహా:** మండలంలోని మొండ ికుంట గ్రామంలో రాజీవ్ స్ట్రీట్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న అమ్మ వారి శరన్నవరాత్రుల ఉత్సవాల నేపథ్యంలో ఈ రోజు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ మణిధర్ అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరై అమ్మవారి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంత ారం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు...






# అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదు

**అశ్వాపురం, మహా:** భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యం లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని, ప్రయాణాలు వాయిదా వేసుకో వాలని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని భారీ వర్షం కురుస్తుండ టంతో ఒక్కసారిగా వరద పెరిగే అవకాశాలు లేకపోలేదు కావున ప్రమాద కారణాల దృష్ట్యా చేపల వేటకు వెళ్ళవద్దని అలాగే చెరువులు, కుంటలు పొంగి ప్రవహిస్తున్నయి వాటిని చూడటానికి వెళ్లరాదని తెలిపారు. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# గలీజ్.. బస్టాండ్!

- వర్షం కురిస్తే చిత్తడే చిత్తడి
- బస్టాండ్ స్లాబ్ లీకేజ్ వల్ల నీటిమడుగులు
- పరిసర ప్రాంతాలు బురదమయం
- ఇష్టారాజ్యంగా ప్రైవేట్ వాహనాల పార్కింగ్
- ప్రయాణికులకు తప్పని తిప్పలు
- కుక్కలు పందులు సంచారం
- ఎటు చూసినా సమస్యల సుడిగుండం
- పరిష్కరించేదెవరు..? ప్రయాణికుల అవస్థలు తీరేనా..?







**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** భద్రాద్రి జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ సమస్యలకు నిలయంగా నిలిచింది. వర్షం వస్తే బస్టాండ్ స్లాబ్ లీకేజీ కావడంతో పాటు పరిసర ప్రాంతాల సైతం బురదమయంగా మారడంతో ప్రయాణికులు అడుగు తీసి అడుగు వేయాలంటే జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాల వల్ల ఆర్టీసీ బస్టాండ్ స్లాబ్ బీముల నుంచి లీకేజ్ అవుతున్న నీరు ప్లాట్ఫామ్ మీద పారుతుండడంతో ప్రయాణికులకు అసౌకర్యంగా మారింది. నిత్యం ప్లాట్ ఫాం తడిసి ఉండడం మూలంగా ఈగలు దోమలు ముసురుతో ప్రయాణికులతో పాటు వచ్చే సహాయకులు సైతం అవస్థలు పడుతున్నారు. స్లాబ్ కు గోడలకు విద్యుత్ వైరింగ్ పరిచి ఉండగా వైరింగ్ మొత్తం లీకేజీ నీటిలో నానుతుంది. దీనివల్ల ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. వర్షాల మూలంగా వరద నీటితో విద్యుత్తుతో అప్రమత్తంగా ఉండాలని పాలకులు సూచిస్తున్నప్పటికీ బస్టాండ్ లో వాతావరణం మాత్రం అందుకు భిన్నంగా ఉండటం మూలంగా ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా బస్టాండ్ ఆవరణలో ఎటు చూసినా నీటిమడుగులు ఉండడంవల్ల నడవలేని పరిస్థితి నెలకొనడంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కనీసం నీటిమడుగుల విషయంలో ఆర్టీసీ అధికారులు స్పందించకపోవడం విచారకరమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చెల్లించలేని దుస్థితి నెలకొందని పలువురు మండిపడుతున్నారు. ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాల్సింది పోయి నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## ప్రయాణికుల మధ్యలో కుక్కల సంచారం

కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్ లో బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికుల మధ్య కుక్కలు సంచరిస్తుండడం వల్ల పలువురు ఆందోళన చెందుతున్నారు. ఇటు కుక్కలతో పాటు పందుల సైతం పరిసర ప్రాంతాల్లో సంచరిస్తుండడం వల్ల ఎక్కడ వ్యాధులు వస్తాయేమోనని ప్రయాణికులు కలవర పడుతున్న పరిస్థితి నెలకొంది. దసరా సెలవులు రావడంతో అనేకమంది తమ సొంత ఊర్లకు వెళ్లేందుకు కొత్తగూడెం బస్టాండ్ కు రావడం జరుగుతుంది. వారికి బస్టాండ్లో నెలకొన్న సమస్యలు స్వాగతం పలుకుతుండడంతో భయాందోళన చెంచుతున్నారు. బస్టాండ్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేదెవరు..? ప్రయాణికుల తిప్పలు తీరే దేన్నడు అంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## సమస్యలు పరిష్కరించాలి: జలాల్

కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్ లో నెలకొన్న సమస్యలను తక్షణమే యాజమాన్యం పరిష్కరించాలని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ డిమాండ్ చేశారు. బస్టాండ్లో వాతావరణం చూస్తే భయాందోళన కలిగిస్తుంది. ఆర్టీసీ భవనం నుంచి వర్షం నీరు లీకేజీ కాకుండా చర్యలు చేపట్టాలి. విద్యుత్ వైరింగ్ వర్షపు నీటిలో ఉండడం వల్ల ప్రమాదం పొంచి ఉంది. ఆవరణలో ఎటు చూసినా నిల్వ ఉన్న వర్షపు నీటితో మడుగులు కనిపిస్తున్నాయి. ఈగలు దోమలు లేకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించాలి. ప్రయాణికుల ఆరోగ్య విషయంలో అధికారులు శ్రద్ధ చూపాలి. బస్టాండ్ లో ప్రైవేట్ వాహనాల పార్కింగ్ విచ్చలవిడిగా ఉందని దీనిని వెంటనే నివారించాలని లేకుంటే పోరాటం తప్పదని జలాల్ హెచ్చరించారు.

## సోలార్ ప్లాంట్ వర్కర్లను గుర్తించాలని
# గిఫ్ఐఎఫ్టీయు డిమాండ్



**మణుగూరు, మహా:** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా కనీసం పదిహేను శాతం పెంచాలని, సోలార్ విద్యుత్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులను సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్లుగా గుర్తించాలని ఐఎఫ్ టీయు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సాయంత్రం పినపాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు క్యాంప్ ఇన్చార్జి బి సురేష్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ ఏరియా అధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ.. సింగరేణి వ్యాప్తంగా ముప్పై రెండు వేల మందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులు వివిధ గనులు, విభాగాలు, రైల్వే, బ్లాస్టింగ్, ఓబి, ప్రైవేట్ సెక్యూరిటీ, వాహన డ్రైవర్లు, ఉద్యానవనం వర్కర్లుగా పనిచేస్తున్నారని గుర్తుచేశారు. వారి శ్రమను గుర్తించి గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ఇన్సెంటివ్గా ఐదు వేల రూపాయలు ప్రకటించగా కార్మికులు ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, కాంట్రాక్ట్ కార్మికులు ఉప్పల శివరామకృష్ణ, ఐ.గోపి, షేక్ రజబ్ అలీ, సాధనపల్లి రవి, పెనుగొండ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఏటీసీ కేంద్రాల ద్వారా యువతకు ఉజ్వల భవిష్యత్తు..



**మణుగూరు, మహా:** ఆధునిక శిక్షణా కేంద్రాలు (ఏటీసీలు) యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 65 ఏటీసీలను ముఖ్యమంత్రి ప్రారంభించిన సందర్భంగా, మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో ఏర్పాటు చేసిన ఏటీసీ కేంద్రాన్ని ఎమ్మెల్యే పాయం ప్రారంభించి ప్రసంగించారు. ప్రజా పాలనలో భాగంగా యువత ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్న ఉద్దేశంతో ఏటీసీలు ఏర్పాటు చేశామని తెలిపారు. పారిశ్రామిక విద్య అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీఐలను ప్రారంభించినట్లు గుర్తుచేస్తూ, కాలానుగుణంగా ఆధునిక సాంకేతికతను అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పించేందుకే ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేశామని వివరించారు. ఏటీసీ విద్యార్థులకు నెలకు రూ.2 వేలు స్కాలర్షిప్ ఇవ్వాలన్న ముఖ్యమంత్రి నిర్ణయం గ్రామీణ, నిరుపేద, గిరిజన యువతకు ఆశీర్వాదమని అన్నారు. ఈ సందర్భంగా ఐటీఐలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి, ఏటీసీలోని యంత్రాలను పరిశీలించారు. విద్యార్థులు బాగా చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి కుటుంబాలలో వెలుగులు నింపాలని సూచించారు. కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ జి రవి, డిప్యూటీ తాసిల్దార్ రామారావు, లేబర్ ఆఫీసర్ రాజు, టీజీఐసీ ఏఈ శివకుమార్, ఐటీఐ ఏటీవోలు ఎం శ్రీనివాసరావు, జీవీ కృష్ణారావు, ఏ నర్సయ్య, వేణుగోపాల్ నాయుడు, ఏటీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ సేవలు చిరస్మరణీయం

## కలెక్టర్ జితేష్ పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణా ఉద్యమ కారులని, స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని అయనను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడుగా తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. 1969వ సంవత్సరంలో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తనకంటూ ఏమి లేకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తన ఆస్తులు దానం చేసిన త్యాగశీలి అని చెప్పారు. ఆయన తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు బడగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సేవలను గుర్తించి అనేక కార్యక్రమాలను అధికారికంగా జరపడం




చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి పి.విజయలక్ష్మి, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి ఏ.శ్రీలత, డీఎస్ఓ రుక్మిణి, బిసి సంఘ నాయకులు ఇమంది ఉదయ్ కుమార్, కొదుమూరి సత్యనారాయణ, గుమలాపురం సత్యనార యణ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజమే ఆర్టీఐ లక్ష్యం

- సమాచార హక్కు చట్టం ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- బౌద్ధక్షేత్రం అభివృద్ధి కోసం మంత్రి... అధికారులను కలుస్తా
- రాష్ట్ర సమాచార హక్కు కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్

**నేలకొండపలి, సెప్టెంబర్ 27 మహా:** అవినీతి రహిత సమాజమే సమాచార హక్కు చట్టం లక్ష్యమని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్,అన్నారు. శనివారం స్థానిక బౌద్ధక్షేత్రం ను సందర్శించారు. చరిత్ర కలిగిన బౌద్ధక్షేత్రం నిర్వహణ, కనీసం చరిత్ర తెలిపే బోర్డులు కూడ తుప్పు పట్టి ఉండటం, జంగిల్ క్లియరెన్స్ లేకపోవటం, విరిగిన బొమ్మలు, అడవిని తలపించే విధంగా ఉండటం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక సిద్దార్ధ యోగా ఆశ్రమం ను సందర్శించారు. ఆయన మాట్లాడారు...సమాచార హక్కు చట్టం ప్రజల వజ్రాయుధం అన్నారు. ప్రభుత్వం ఖర్చు పెట్టే ప్రతీ పైసా ప్రజలకు తెలియాలని అన్నారు. పాలన పారదర్శకత..నిధులు వినియోగం... నిర్ణయాలు పారదర్శకంగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో 17 వేల వరకు కేసులు పెండింగ్ లో ఉండగా...వాటిలో 13 జిల్లాలో పర్యటించి దాదాపు 7 వేల కు పైగా కేసులు పరిష్కారం చేసినట్లు తెలిపారు. 10 జిల్లాలో ఒక్క కేసులు లేకుండా చేసినట్లు తెలిపారు. ఉహాజనిత ప్రశ్నలు అడగకుండా రికార్డుల ప్రకారం యాక్ట్ లో వివరాలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ రికార్డు తనిఖీ చేసే హక్కు




ప్రతీ ఒక్కరికి ఉందని అన్నారు. వచ్చే నెల 3 నుంచి సమాచార హక్కు చట్టం వార్షోత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు సీఎం రేవంత్రెడ్డి, గవర్నర్ లు హాజరవుతున్నట్లు తెలిపారు. సమాచార హక్కు చట్టం ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చరిత్ర కలిగిన బౌద్ధక్షేత్రం అభివృద్ధి ఇంకా జరగాల్సిందన్నారు. పర్యాటకులు రావాలంటే టూరిస్టు స్పాట్ ప్యాకెజీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బౌద్ధక్షేత్రం అభివృద్ధి కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు, పర్యాటక శాఖ అధికారులను కలిసి విషయం ను వివరిస్తానని అన్నారు. క్షేత్రం ఆవరణం అంతా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా మొక్కలు, విగ్రహాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయన వెంట నేలకొండపల్లి తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం రవి తదితరులు పాల్గొన్నారు.

# మాలల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించండి

- మాపై వివక్షత వద్దు.. సమాన హక్కులు కల్పించాలి
- మాలల నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి
- అర్హులందరికీ రుణాలు ఇవ్వాలి
- సమస్యల పరిష్కారం కొరకు మాలల రణభేరి
- మహాసభను జయప్రదం చేయండి
- మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య

**కొత్తగూడెం టౌన్, మహా:** నవంబర్ 2వ తేదీన హైదరాబాదులో జరిగే మాలల రణభేరి మహాసభను జయప్రదం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాలల సమస్యల పరిష్కారం కొరకు



రాజకీయాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలని కోరుతూ నవంబర్ 2న హైదరాబాద్ లో జరిగే మాలల రణభేరి మహాసభను నిర్వహించనున్నామని పేర్కొన్నారు. సభకు లక్షలాదిగా మాలలు తరలిరావాలని కోరారు. కొన్ని పార్టీలు మాలలను ఓటు బ్యాంకుగా వాడుకోవడం దారుణం అన్నారు. ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపును పునః సమీక్షించి జీవో 99ను సవరించి మాలలతో పాటు గ్రూప్ 3లో ఉన్న మరో 25 కులాలకు న్యాయం చేయాలన్నారు.చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ప్రస్తుత జనాభా కనుగుణంగా ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఎస్సీ విద్యార్థుల స్కాలర్షిప్పుల్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. మాల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేత విడుదల చేసి నిధులను ఖర్చు చేయనీ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొప్పురి నవతన్, చింతల చిరంజీవి, రాష్ట్ర మహిళా నాయకురాలు బడికల పుష్పలత, జిల్లా నాయకురాళ్లు బి.స్వర్ణలత, కే.లావణ్య పాల్గొన్నారు.

## స్థాయిని మించి వైద్యం చేయొద్దు



**జూలూరుపాడు, సెప్టెంబర్ 27, (మహా):** గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే ఆర్ఎంపి వైద్యులు రోగులకు స్థాయిని మించి వైద్యం చెయ్యొద్దని జూలూరుపాడు మండల వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామీణ వైద్యుల తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యశాలలకు వచ్చే రోగులకు స్థాయిని మించి వైద్యం చేయకూడదని సూచించారు. రోగులకు ప్రథమ చికిత్స అందించి ప్రభుత్వ ఆస్పత్రులకు పంపించాలని అన్నారు. గ్రామీణ వైద్యులు కెనలా పెట్టడం, యాంటీ బయోటిక్స్, స్టైరైడ్స్ లాంటి మందులను వాడకూడదని తెలిపారు. అదే విధంగా రోగులకు వైద్యం ఏ విధంగా చేయాలి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా అతిక్రమించి వైద్యం అందిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్ తేజస్వి, సిహెచ్ఓ రామకృష్ణ, వెంకటేశ్వర్లు, రత్నకుమార్, కృష్ణ, గ్రామీణ వైద్యులుపాల్గొన్నారు.

## మహిళా కానిస్టేబుల్ దాతృత్వం



**బూర్గంపహాడ్ మహా:** కొత్తగూడెంలోని విద్యాధరి ఫౌండేషన్ కు మహిళా కానిస్టేబుల్ రూ. 10 వేలు విరాళంగా అందజేశారు. బూర్గంపాడు పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ గా పనిచేస్తున్న బి. పావని, విద్యాధరి ఫౌండేషన్ అధ్యక్షులు బైరి రాజేష్ ఖన్నాకు శనివారం కొత్తగూడెంలో అందజేశారు. ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుల్ పావని మాట్లాడుతూ విద్యాధరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతోమంది పేదలకు, మారుమూల ప్రాంత ఆదివాసీలకు, అనాథలకు ఉపయోగపడుతున్నాయన్నారు. తనవంతుగా సహాయ సహకారమందించే దానిలో భాగంగా రూ. 10,000 విరాళం అందజేసినట్లు తెలిపారు. అనంతరం ఫౌండేషన్ అధ్యక్షులు రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభ ఉండి ఉన్నత చదువులు చదువుకోలేని విద్యార్థినీ విద్యార్థులకు చేయూతను అందిస్తున్నామని తెలిపారు.

# కాంట్రాక్ట్ కార్మికులపై వివక్షతను విడనాడాలి




**కొత్తగూడెం టౌన్, మహా:** సింగరేణి కాంట్రాక్టర్ కార్మికులపై ప్రభుత్వం యాజమాన్యం వివక్షతను విడనాడాలని కార్మికుల సంక్షేమ కోరుతూ వారికి లాభాల బోనస్ 15 శాతం ఇవ్వాలని ఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య డిమాండ్ చేశారు. సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు) సింగరేణి ఓబి ఆపరేటర్స్ అండ్ వర్కర్స్ యూనియన్, సింగరేణి సులాబ్ వర్కర్స్ యూనియన్, మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం వద్ద సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఒకే కుటుంబం అంటూనే కాంట్రాక్టు కార్మికుల శ్రమను కాంట్రాక్టర్లకు దోచిపెడుతూ ఉందని వివక్షతతో పేద కాంట్రాక్టు కార్మికుల కడుపులు కొడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రకటించిన బోనస్ అసంతృప్తిగా ఉందని మండిపడ్డారు. సింగరేణి సాధించిన 6930కోట్ల లాభాల నుండి 15 శాతం వాటాను కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలో ఓపెన్ కాస్టు, అండర్ గ్రౌండ్ గనులతో పాటు బొగ్గు ఉత్పత్తి ఉత్పత్తి యేతర ప్రక్రియలో సుమారు 35 వేలమంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని పర్మనెంటు కార్మికులు చేసే అన్ని పనులలో ఉంటూ సంస్థ సాధించిన లాభాల్లో కాంట్రాక్టు కార్మికుల శ్రమ కీలకంగా ఉందని కాంట్రాక్టు కార్మికులకు 500 రూపాయలను బోనసుగా ఇస్తామని చేసిన ప్రకటన సంస్థలోని పనిచేసే అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులను తీవ్రంగా నిరాశపరిచిందని అన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు 2013 నుంచి కోల్ ఇండియా వేతనాలు(హై పవర్ వేతనాలు)చెల్లించాల్సి ఉందన్నారు. హెచ్ పిసి వేతనాలు చెల్లించక పోవడం వల్ల కాంట్రాక్టు కార్మికులకు తీరని అన్యాయం జరుగుతోందని సింగరేణి 28 ఏండ్లుగా లాభాల బాటలో నడుస్తున్నప్పటికీ దీనికి కార్మికులు అధికంగా శ్రమ చేయడమేనని ఇందులో కాంట్రాక్టు కార్మికుల పాత్ర ఎంతో కీలకంగా ఉందని వారికి చట్టబద్ధమైన సౌకర్యాలు, హక్కులను అమలు చేయడం లేదన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కోల్ ఇండియాలో అమలుచేస్తున్న హై పవర్ కమిటీ వేతనాలను సింగరేణిలో అన్నివిభాగాల కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాలని, సులబ్ కార్మికులకు కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలను అమలు చేయించాలని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 26 రోజుల పని కల్పించాలని, కోల్ ట్రాన్స్పోర్ట్, ఓబి, సెక్యూరిటీ, కనియన్స్, ఔట్సోర్సింగ్ వాహనాలు, లోడింగ్ అన్ లోడింగ్, బెల్ట్ క్లీనింగ్, నర్సరీ, గెస్టు హౌస్, సెల్ పీకింగ్, రైల్వే తదితర అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 26 రోజుల పని సీఎం పిఎఫ్ ఈఎస్ఐ రక్షణ తదితర సమస్యలను పరిష్కరించాలని బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొంటున్న కాంట్రాక్టు కార్మికులకు 11వ వేతన ఒప్పందం బేసిక్ ను అమలు చేయాలని సింగరేణి అన్ని ఏరియాలలో ఖాళీగా ఉన్న కంపెనీ క్వార్టర్స్ ను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలపై వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్య దర్శి ఎన్.సంజీవ్, మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు శరత్, సులాబ్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రాజేశ్వరి, ఉలికి బాబా, వెంకన్న, లక్ష్మి, అవినాష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధక్షేత్రం చరిత్ర ప్రపంచంకు తెలిసేలా అభివృద్ధి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 27 మహా:** బౌద్ధక్షేత్రం చరిత్ర ను ప్రపంచం కు తెలిసేలా అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్రావు పేర్కొన్నారు. స్థానిక బౌద్ధక్షేత్రం ను శనివారం సందర్శించారు. క్షేత్రం ఆవరణ అంతా కలియ తిరిగారు. చరిత్ర ను తెలిపే బోర్డులు తుప్పు పట్టటంతో వాటి స్థానంలో కొత్తగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అడవి ని తలపించే విధంగా ఉన్న పిచ్చి చెట్లు, మొక్కలను తొలిగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు...రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలలో అభివృద్ధి పరిచేందుకు రూ.5 కోట్లతో కార్యాచరణ ను రూపొందించినట్లు తెలిపారు. చరిత్ర కలిగిన ఫణిగిరి, నేలకొండపల్లి, రాజులబండ, దూళికట్ట, కొటిలింగాల ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. చిట్టఅడవి ని తలపించే విధంగా ఉన్న బౌద్ధ స్తూపం పరిసరాలను శుభ్రపరచాలని ఆయన చెప్పారు. బౌద్ధస్తూపం పరిరక్షణ చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి పరిచి భావితరాలకు వారసత్వ సంపదగా గుర్తుండిపోయే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలోనే ప్రవేట్ భాగస్వామ్యంతో పర్యాటక ప్రదేశాల వద్ద గైడ్ల ను నియమించనున్నట్లు తెలిపారు. పర్యాటక ప్రాంతాల



అభివృద్ధి కోసం ఆర్కియాలజీ-టూరిజం శాఖల సమన్వయంతో ప్రాజెక్ట్ రిపోర్టు ' రూపొందించినట్లు తెలిపారు. నేలకొండపల్లి బౌద్ధక్షేత్రం వద్ద మిని మ్యూజియం ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. బౌద్ధక్షేత్రం సంరక్షణ కోసం పనులు చేపట్టటానికి జిల్లా కలెక్టర్ పురావస్తు శాఖ కు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్లు నర్సింగ్, నాగరాజు, ఏడీ.బుజ్జి, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, నేలకొండపల్లి తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఆర్.ఐ.అల్లం రవికుమార్, జీపీవో జానిమియా తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు కోర్టు ఆవరణలో బతుకమ్మ సంబరాలు



**మణుగూరు, మహా :** మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణ బతుకమ్మలతో కళకళలాడింది. మణుగూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు మెజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి, సతీమణి గౌరీలు ముఖ్య అతిథులుగా హాజరై పువ్వులతో ఆకర్షణీయంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ ఆడిపాడి ఆధ్యాత్మిక శోభను చేకూర్చారు. మహిళా న్యాయవాదులు బతుకమ్మ పాటలు పాడగా, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, చిన్నారులు లయబద్ధంగా చప్పట్లు కొడుతూ నాట్యం చేశారు. పూల బతుకమ్మల మధ్య గలగల పాటల సవ్వడి కోర్టు ప్రాంగణాన్ని ఒక పండుగ వాతావరణంగా మలిచింది. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్దం శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు చిర్రా రవికుమార్, శైలజ, సరస్వతి, పద్మావతి, సునీత, సంధ్య, సావిత్రి, విజయ్, నగేష్ కుమార్, అంకం సర్వేశ్వరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, గద్దల సాంబ, వెంకటరత్నం, నాగార్జున రెడ్డి, రమేష్, కోర్టు సిబ్బంది వెంకటేశ్వర్లు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# వానల జోరు..జనం బేజారు!





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల జనజీవనం అస్తవ్యస్తంగా తయారైంది. శనివారం తెల్లవారుజామున కూడా జోరు వానతో పట్టణంలోని అక్కడక్కడ చెట్లు విరిగిపడి రోడ్లపైకి వరద నీరు వచ్చి చేరింది. తెలంగాణలో మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో రవాణా సౌకర్యానికి ఆటంకం ఏర్పడింది. దీంతో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెంటనే అప్రమత్తమై వర్షాలు వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. చెరువు కట్టలను పర్యవేక్షించాలని అలానే విద్యుత్ అధికారులు కరెంట్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. కొద్దిరోజులుగా పట్టణంలో మధ్యాహ్నం, సాయంత్రం వరకు పొడిగా ఉంటున్న వాతావరణం ఆ తర్వాత ఒక్కసారిగా మారుతోంది. కొన్ని సార్లు ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్లు ప్రారంభం కావడమే కుంభవృష్టి మొదలవుతుంది. కొన్ని సందర్భాల్లో ముసురు మొదలయ్యి అది మోస్తరు నుంచి భారీ వర్షాలకు దారి తీస్తున్న పరిస్థితులు కొత్తగూడెంలో నెలకొన్నాయి. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను బాగు చేయడంతో పాటు నేలకొరిగిన చెట్లను తొలగించాలని అధికారులు సంబంధిత శాఖల వారీ సిబ్బందిని ఆదేశించారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమించిన అక్రమ తవ్వకాలు జరిపిన కఠిన చర్యలు



**జూలూరుపాడు, సెప్టెంబర్ 27, (మహా):** ప్రభుత్వ భూములను ఆక్రమించడం, ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలు జరిపిన శాఖాపరమైన కట్టిన చర్యలు తప్పవని జూలూరుపాడు తహశీల్దార్ శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజల అవసరాల మేరకు, ఇళ్ల నిర్మాణం కోసం గ్రావెల్ కు నిర్దిష్ట నియమాలతో అనుమతిని పరిశీలించడం జరుగుతుందని అన్నారు. కానీ ఇందుకు విరుద్ధంగా అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూముల్లో జెసిబిలతో తవ్వి, గ్రావెల్ ను అక్రమంగా కొందరు తరలిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. అంతేగాక సాగునీటి చెరువులు, కుంటలను ఆక్రమించడం, శిఖం భూముల్లో తవ్వకాలు జరపడం కూడా నేరమేనని అన్నారు. ఇటువంటి అక్రమాలపై పూర్తి నిఘా ఉంచామని, పట్టుపడితే వాహనాలతో పాటు సంబంధిత వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాత్రి సమయాల్లో ఇటువంటి ఆగడాలు మరీ ఎక్కువయ్యాయని, నియంత్రణ కోసం పోలీస్ శాఖ సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రొసీడింగ్ ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమం

**జూలూరుపాడు, సెప్టెంబర్ 27, (మహా):** మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్ నందు గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రొసీడింగ్ ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలానికి చెందిన ఉపాధ్యాయులతో పాటు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు. వీరికి మండల అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి శిక్షణ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.





## వార్డుల రిజర్వేషన్ ఖరారు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 27 మహా:** పంచాయతీల వార్డుల రిజర్వేషన్ ను ఎంపీడీఓ యం.యర్రయ్య విడుదల చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం లో అఖిల పక్షం ఆధ్వర్యంలో 32 గ్రామపంచాయతీల కు సంబంధించిన వార్డుల రిజర్వేషన్ ను లాటరీ పద్ధతిలో ఖరారు చేశారు. మొత్తం 300 వార్డులలో ఎస్సీలకు-64, ఎస్టీలకు 36, బీసీలకు 98, జనరల్ 102 వార్డులను ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సి. హెచ్.శివ, అఖిల పక్షం నాయకులు మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు. వున్నం బ్రహ్మయ్య. కె.వీ.రెడ్డి. మారిశెట్టి వెంకటేశ్వరరావు, సుధాకర్, ఆరెకట్ల కొండలరావు, సత్తార్, కడియాల నరేష్ పాల్గొన్నారు.

## గోవిందు శ్రీనివాసరావును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**తల్లాడ,మహా:** మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గోవిందు శ్రీనివాసరావును తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా తల్లాడలో ఆయనను శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో పాటు మున్నూరు కాపు సంఘంలో చురుగ్గా పాల్గొనే శ్రీనివాసరావుకు ఈ పదవి రావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల లచ్చిరెడ్డి, మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, వడ్డే రామారావు, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, నాయకులు బొడ్డు వెంకటేశ్వర రావు, బండి బాలసౌరి, గుజ్జర్లపూడి చింటూ, తాళ్ల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## మాల మహానాడు నాయకులకు ఘన స్వాగతం

**జూలూరుపాడు, సెప్టెంబర్ 27, (మహా):** నవంబర్ 2న హైదరాబాద్ లో జరగనున్న మాలల రణభేరి మహాసభకు మాలలను చైతన్య పరిచేందుకు విచ్చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద రంజిత్ కుమార్ లకు మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో డీజే పాటలతో బాణాసంచా పేల్చి జూలూరుపాడు మండల కేంద్రంలో శనివారం ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు బాబాసాహెబ్ విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించి, రణభేరి మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మాల సమాజ హక్కుల కోసం జరగబోయే రణభేరి మహాసభకు ప్రతి మాల సోదరుడు తప్పనిసరిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాసిమల్ల కిరణ్, కల్లోజి రామస్వామి, మంద పుల్లయ్య, ఎలంగి గోపయ్య, బరగడ రమేశ్, పనితి కృష్ణవేణి, గంపల సునీత, కల్లోజి వెంకట్, బరగడ రాణి, కల్లోజి సునీత, చిలకమ్మ, ప్రశాంతి, అమ్మి, రజిని, పాకిరు, వెంకట్ తోపాటు యువజన నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి



**మణుగూరు, మహా :** పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పించారు. మణుగూరు మండలం శ్రీశ్రీ నగర్‌లో బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన అనంతరం విగ్రహ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. 1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించిన ఆయన నిజాం నిరంకుశ వ్యతిరేక యోధుడు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపిరి అని కొనియాడారు. మూడు దశల ఉద్యమాలలో తన జీవితాన్నంతా అంకితం చేసిన మహనీయుడు అని స్మరించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ, ప్రత్యేక తెలంగాణ కోసం త్యాగం చేసిన గొప్ప నాయకుడని, దశాబ్దాల తెలంగాణ కలను సాకారం చేయకముందే ఆయన పరమపదించిడం దురదృష్టం మన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ న్యాయవాద విద్యను అభ్యసించి, తెలంగాణ విముక్తి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. 1952లో ఆసిఫాబాద్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై, అనంతరం భువనగిరి నుంచి రెండుసార్లు అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారని, ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్‌గా, దామోదరం సంజీవయ్య, బ్రహ్మానందరెడ్డి క్యాబినెట్లలో కీలక మంత్రిత్వ బాధ్యతలు నిర్వహించి ఆ పదవులకు వన్నె తెచ్చారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య, మండల ముఖ్యనాయకులు, బొగ్గు ముఠా అధ్యక్షులు నిరుడు రాంబాబు, పద్మశాలి సంఘ అధ్యక్షులు దుస్సా సమ్మయ్య, సెక్రటరీ కోట శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, గంగినెట్ట శ్రీనివాస్, ప్రసాద్ కోట తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు ఖరారు..!




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంస్థల ఎన్నికల పోరుకు రంగం సిద్ధమైంది ఎట్టకేలకు అధికారులు జిల్లాలోని స్థానిక సంస్థల పోటీకి స్థానాలను వెల్లడించారు. జిల్లాలోని ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలను ఖరారు చేస్తూ వాటికి గల రిజర్వేషన్లను వెల్లడించారు. జిల్లాలోని 22 జెడ్పిటిసి స్థానాల రిజర్వేషన్లను ఖరారు చేశారు. అశ్వరావు పేట (గిరిజన మహిళ), దమ్మపేట (గిరిజన మహిళ), పాల్వంచ(గిరిజన మహిళ), లక్ష్మీదేవిపల్లి (జనరల్ గిరిజన), పినపాక (గిరిజన జనరల్), చంద్రుగొండ( గిరిజన మహిళ), అశ్వాపురం(గిరిజన జనరల్), అన్నపురెడ్డిపల్లి(గిరిజన జనరల్), బూర్గంపహాడ (గిరిజన జనరల్), మణుగూరు (గిరిజన మహిళ), చుంచుపల్లి(ఎస్సీ జనరల్), భద్రాచలం(బీసీ మహిళ), జూలూరుపాడు (బీసీ జనరల్), సుజాతనగర్(బీసీ జనరల్), ఇల్లెందు(బీసీ జనరల్), చర్ల(బీసీ జనరల్), ములకలపల్లి(బీసీ మహిళ), కరకగూడెం(బీసీ మహిళ), ఆళ్లపల్లి(ఆన్ రిజర్వ్ మహిళ), దుమ్ముగూడెం(అన్ రిజర్వుడ్ జనరల్), గుండాల(అన్ రిజర్వ్ జనరల్), టేకులపల్లి(అన్ రిజర్వ్ మహిళకు) కేటాయిస్తూ అధికారులు వెల్లడించారు.ఎంపీపీ షెడ్యూల్ ఏరియా మండల వారీగా రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి. ఆళ్లపల్లి(ఎస్టీ జనరల్), అన్నపురెడ్డిపల్లి(గిరిజన మహిళ), భద్రాచలం(గిరిజన మహిళ), చంద్రుగొండ(గిరిజన జనరల్), చర్ల(గిరిజన మహిళ), చుంచుపల్లి(గిరిజన మహిళ), దుమ్ముగూడెం(గిరిజన జనరల్), గుండాల(గిరిజన మహిళ), జూలూరుపాడు (గిరిజన జనరల్), కరకగూడెం (గిరిజన జనరల్), లక్ష్మీదేవిపల్లి (గిరిజన మహిళ), మణుగూరు(గిరిజన జనరల్), ములకలపల్లి(గిరిజన జనరల్), పాల్వంచ (గిరిజన మహిళ), పినపాక(గిరిజన మహిళ), సుజాతనగం (గిరిజన జనరల్), టేకులపల్లి(గిరిజన మహిళ), ఇల్లందు(గిరిజన జనరల్) వీటితో పాటు నాన్ షెడ్యూల్ ఏరియా మండలంలో ఉన్న రిజర్వేషన్లను వెల్లడించారు. అశ్వరావుపేట (గిరిజన మహిళ), అశ్వాపురం (గిరిజన జనరల్), బూర్గంపాడు(బీసీ జనరల్) దమ్మపేట (అన్ రిజర్వు) ప్రకటించారు.

# హోరెత్తిన బతుకమ్మ సంబరాలు






**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** సింగరేణి కాలరీస్ కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియంలో శనివారం బతుకమ్మ ఫ్యామిలీ డే సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు అపురూపంగా జరుపుకునే గొప్ప వేడుక బతుకమ్మ అని, మన సంస్కృతికి ఇది దర్పణంగా నిలుస్తుందని అన్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో ఒక్కొక్క రోజుకి ఒక్కొక్క పేరుతో ముద్దుగా బతుకమ్మను పిలుచుకుంటారని చివరి రోజు సద్దుల బతుకమ్మతో ఈ సందడి పూర్తవుతుందన్నారు. సింగరేణి వ్యాప్తంగా కూడా అన్ని ఏరియాలలో బతుకమ్మ సంబరాలు జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకట్, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ జాయింట్ సెక్రటరీ ఏ.హరి ప్రసాద్ తో పాటు జి.నాగ బిందు కిరణ్ కుమార్, డిజిఎం( పర్సనల్)లు కేసా నారాయణరావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, సేవా సెక్రటరీ కే.సుజాత, సేవా కొ ఆర్డినేటర్లు, అధికారులు, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది సేవా సభ్యులు పాల్గొన్నారు.